ములగాడ (విజయభాను న్యూస్): లైంగిక వివక్షత వల్ల, మద్య పానం, మత్తు పదార్థాల వల్ల , స్త్రీలకు ఆర్థిక స్వతంత్రత లేకపోవడం వల్ల, శరీరకంగా బలహీనంగా ఉండడం వల్ల, మహిళ చట్టాలు సక్రమంగా అమలు జరగక పోవడం వల్ల మహిళలపై హింస రోజు రోజుకి పెరుగుతోందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.ఎ.యస్. భాగ్యలక్ష్మి అన్నారు స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల లో ఏర్పాటు చేసిన మహిళలపై జరుగు తున్న "హింస - పరిష్కార మార్గాలు" అనే సదస్సులో ఆమె ప్రధాన వక్తగా మాట్లాడారు హింసను పారద్రోలడానికి లైంగిక సమానత్వం పై తల్లి దండ్రులకు , అధ్యాపకులకు , మత పెద్దలకు , మీడియా ప్రతినిధులకు , రాజకీయ నాయకులకు, పోలీసు శాఖలకు , న్యాయ వాదులకు ప్రత్యేక శిక్షణ కార్య క్రమాలు చేపట్టాలని అన్నారు. హింసకు సంబంధించినంత వరకు సమాజం నిశ్శబ్దాన్ని ఛేదించాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో ప్రత్యేక ప్రసంగం చేసిన జాతీయ సేవా పథక సీనియర్ అధికారి వై.అనసూయదేవి మాట్లాడుతూ - వరకట్నం వల్ల కుటుంబ హింస పెరుగుతోందని అన్నారు. కళాశాల స్థాయిలో ఆత్మరక్షణ విద్యలను ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేసారు. హింసవల్ల మహిళల జీవితం అంధకారంలోకి నెట్టివేయ బడుతుందని, వారు సమాజంలో కీలక పాత్ర పోషించ లేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు -అనంతరం జాతీయ సేవ పథకం వలంటీర్లకు మహిళలు- వారిపై జరుగుతున్న హింస - కారణాలు - పరిష్కారాలు" అనే అంశంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

ప్రతిభ కనబరచిన 24 మంది వలంటీర్లకు బహుమతులను అందజేసారు . వక్తృత్వ, వ్యాసరచన రెండు పోటీల లోను కె. చంద్రిక రేవతి ప్రథమ బహుమతిని, తమన్నా, ద్వితీయ బహుమతిని, యశోద నబిహా నాజ్ తృతీయ బహుమతినిపొందారు. విజేతలను, పాల్గొన్న వారిని కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ అభినందించారు. సిస్టర్ జెసిస్, సిస్టర్ గిసెల్ల శుభాకాంక్షలు తెలిపారు.

విశాఖ సిటీ
ఆదివారం : 13 : మార్చి : 2022 సాక్షి

# లింగసమానత్వంపై అవగాహన అవసరం

మల్కాపురం: లింగ వివక్ష, మహిళా చట్టాలు సక్రమంగా అమలుకాక పోవడంతో స్త్రీలపై హింస జరుగుతుందని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి అన్నారు.మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం మహిళలపై జరుగుతున్న హింసపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ హింసను పారద్రోలడానికి లింగ సమానత్వంపై తల్లిదండ్రులు,అధ్యాపకులు మత పెద్దలు,మీడియా, రాజకీయనాయకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన వారికి ఆమె సర్టిఫికెట్లు అందించారు.కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి పాల్గొన్నారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు సర్టిఫికెట్లు ఇస్తున్న భాగ్యలక్ష్మి

epaper.eenadu.net

## చట్టాల అమలుతో మహిళలకు రక్షణ



వాలంటీర్లతో జిల్లా ఎన్ఎస్ఎస్ అధికారిణి భాగ్యలక్ష్మి, పీవో అనసూయదేవి

సింధియా, న్యూస్‌టుడే : చట్టాలను పక్కాగా అమలు చేస్తేనే మహిళలకు రక్షణ ఏర్పడుతుందని జాతీయ సేవా పథకం ప్రోగ్రాం జిల్లా అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం సెయింట్‌ఆన్స్ కళాశాలలో 'మహిళలపై హింస- పరిష్కార మార్గాలు' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడారు. అక్షరాస్యత పెంపు, ఇతర సామాజిక అంశాలపై మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ పీవో వై.అనసూయదేవి ఆధ్వర్యంలో వాలంటీర్లకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలు తమన్నా, యశోద, షెహబనాజ్‌లకు ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

Date : 13/03/2022 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY ) PageNo : 03

ABN ఆంధ్రజ్యోతి

## మహిళా సమస్యలపై సదస్సు

మల్కాపురం: స్త్రీలకు ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం, శారీర కంగా బలహీనంగా ఉండడం వల్ల వారిపై రోజురోజుకూ హింస పెరుగుతోందని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో 'హింస- పరిష్కార మార్గాలు' అనే అంశంపై శనివారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. హింసకు సంబంధించినంత వరకు సమాజం నిశ్శబ్దాన్ని ఛేదించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు 'మహిళలు- వారిపై జరుగుతున్న హింస-కారణాలు - పరిష్కారాలు' అనే అంశంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన 24 మంది వలంటీర్లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనసూయదేవి తదితరులు పాల్గొన్నారు.

Date : 13/03/2022 EditionName : Visakhapatnam PageNo : 6

## 15th March 2022:

AU team visited for Sustainable Campus Survey - 2021- 22 to st. Ann's Degree college for women , Malkapuram, visakhapatnam. Dr. Haranath sir and Dr. Abraham Mutluri , Professors of Department of Social work , Andhra University are the members of Survey Committee. Dr. Haranath sir is the District Resource person of this work.Y. Anasuya Devi , in- charge of Swachh Practices of st. Ann's Degree college Co- ordinated the programme along with Faculty members. E.P.S Bhagya Lakshmi welcomed all and arranged the meeting.
















GROUND FLOOR
ADMINISTRATIVE BLOCK
GROUND FLOOR





# పచ్చదనం- పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్న సెయింట్ ఆన్స్ కళాశాల..

## డా ఎస్. హర్ నాథ్..





పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలకు సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్ర విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ అధ్యాపకులు మరియు స్వచ్ఛత కార్యక్రమాల జిల్లా రిసోర్స్ పర్సన్ డాక్టర్ ఎస్. హరినాథ్ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలోని పచ్చదనాన్ని, పరిశుభ్రతను, నీటి వనరుల పొదుపు, శక్తి వనరుల ఆదాను, వ్యర్థ పదార్థాల నిర్వహణలో తడి చెత్త పొడి- చెత్త వేరు చేసే విధానాన్ని స్వయంగా పరీక్షించి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులను అనేక ప్రశ్నలు అడిగి సంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రీన్ నెట్ లో పెంచుతున్న ఔషధ మొక్కలను వర్మీ కంపోస్ట్ (వానపాముల పెంపకం) తయారీ విధానాన్ని, ఇంకుడు గుంతలను ప్రశంసించారు. సోలార్ ప్యానల్స్ ఏర్పాట్లును, సోలార్ పవర్ తో వెలుగుతున్న దీపాలను తిలకించి సంబంధిత స్వచ్ఛత టీం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. హరనాథ్ తో పాటు యూనివర్సిటీ సోషల్ వర్క్ అధ్యాపకులు డాక్టర్ ఎం.అబ్రహం యూనివర్సిటీ సిబ్బంది చంటి, నరసింగరావు పాల్గొన్నారు. ఈ విశ్వవిద్యాలయం టీమ్ కు సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల కళాశాల స్వచ్ఛత టీం ఇంచార్జి వై. అనసూయదేవి ఇతర అధ్యాపకులు లక్ష్మి తులసి, లక్ష్మీదేవి స్వాగతం పలికారు. పచ్చదనం- పరిశుభ్రతపై నివేదిక సమర్పించారు. అన్ని వసతులను చూపించారు. స్వచ్ఛ క్యాంపస్ గా ప్రకటించడానికి సెయింట్ ఆన్స్ కు అన్ని విధాల అర్హత ఉందని యూనివర్సిటీ అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి సమన్వయ పరిచారు. ఇందులో అధ్యాపకులు, సిస్టర్స్, స్వచ్ఛత టీం లోని 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



NEWS 99 DAILY
న్యూస్ 99
NEWS 99 DAILY



ఈనాడు
epaper.eenadu.net

# స్వచ్ఛత దిశగా... అడుగులు

సింధియా, న్యూస్‌టుడే : స్వచ్ఛ క్యాంపస్ దిశగా సెయింట్ ఆన్స్ కళాశాల వడివడిగా అడుగులు వేస్తోందని ఏయూ ఆచార్యులు, జిల్లా స్వచ్ఛ కార్యక్రమాల రిసోర్స్ పర్సన్ డాక్టర్ ఎస్.హరినాథ్ అన్నారు. మంగళవారం ఆయన పారిశ్రామిక ప్రాంత సెయింట్ ఆన్స్ కళాశాలను సందర్శించి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు, మొక్కల పెంపకం, తదితర అంశాలపై యాజమాన్యంతో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లంతా భాగస్వామ్యం కావడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే కళాశాల 'నాక్-ఏ' గ్రేడ్ సొంతం చేసుకోవడం అభినందనీయమన్నారు. జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి టీపీఎస్ భాగ్యలక్ష్మి, వై.అనసూయదేవి, లక్ష్మి, తులసి పాల్గొన్నారు.



కళాశాలను సందర్శించిన ఆచార్యులు హరినాథ్‌తో విద్యార్థులు, అధ్యాపకులు

Date : 16/03/2022 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY ) PageNo : 03

సెయింట్ ఆన్స్ కళాశాలలో

# పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యం

ప్రజాశక్తి -ములగాడ: పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలకు సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్ర విశ్వ విద్యాలయం సోషల్ వర్క్ అధ్యాపకులు, స్వచ్ఛత కార్యక్రమాల జిల్లా రిసోర్స్ పర్సన్ డాక్టర్ ఎస్. హరినాథ్ తెలిపారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలోని పచ్చదనాన్ని, పరిశుభ్రతను, నీటి వనరుల పొదుపు, శక్తి వనరుల ఆదాను, వ్యర్థ పదార్థాల నిర్వహణలో తడి చెత్త పొడి- చెత్త వేరు చేసే విధానాన్ని స్వయంగా పరిశీలించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. హరనాథ్, యూనివర్సిటీ సోషల్ వర్క్ అధ్యాపకులు డాక్టర్ ఎం. అబ్రహం, యూనివర్సిటీ సిబ్బంది చంటి, నరసింగరావు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి భాగ్యలక్ష్మి, డిగ్రీ కళాశాల స్వచ్ఛత టీం ఇంచార్జి అనసూయదేవి, అధ్యాపకులు లక్ష్మీ తులసి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.



అధ్యాపకులతో హరినాథ్

ప్రజాశక్తి
Wed, 16 March 2022
epaper.prajasakti.com/c/66842731

# పరిశుభ్రతకు పెద్దపీట



కార్యక్రమంలో మాట్లాడుతున్న అనసూయాదేవి

మల్కాపురం: పచ్చదనం, పరిశుభ్రతకు సెయింట్ ఆన్స్ కళాశాల అధిక ప్రాధాన్యం ఇస్తుందని కళాశాల ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి అన్నారు. కళాశాల ఆవరణలో మంగళవారం స్వచ్ఛత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల చుట్టు పక్కల పచ్చటి ఔషధ మొక్కలు నాటామన్నారు. ప్రతి రోజు ఓ బృందం వాటి పర్యవేక్షణ బాధ్యతలు చూస్తుందని చెప్పారు. పచ్చదనానికి కేరాఫ్‌గా తమ కళాశాల నిలుస్తుందని ఈ సందర్భంగా ఆమె వివరించారు. కార్యక్రమంలో ఏయూ సోషల్ వర్క్ అధ్యాపకుడు, స్వచ్ఛత కార్యక్రమాల జిల్లా రిసోర్స్‌పర్సన్ డాక్టర్ హరినాథ్, జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి. ఎస్.భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

సాక్షి Wed, 16 March 2022
https://epaper.sakshi.com/c/66842680



# పచ్చదనం- పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్న సెయింట్ ఆన్స్ కళాశాల



# పచ్చదనం, పరిశుభ్రతకు సెయింట్ ఆన్స్ కళాశాల అధిక ప్రాధాన్యత



**విశాలాంధ్ర-మల్కాపురం:** పచ్చదనం-పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్న సెయింట్ ఆన్స్ కళాశాల పచ్చదనం, పరిశుభ్రత కార్యక్ర మాలకు సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్ర విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ అధ్యాపకులు, స్వచ్ఛత కార్యక్రమాల జిల్లా రిసోర్స్ పర్సన్ డాక్టర్ ఎస్. హరినాథ్ అన్నారు. మంగళవారం స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలోని పచ్చదనాన్ని, పరిశుభ్రతను, నీటి వనరుల పొదుపు, శక్తి వనరుల ఆదాను, వ్యర్ధ పదార్థాల నిర్వహణలో తడి చెత్త పొడి- చెత్త వేరు చేసే విధానాన్ని స్వయంగా పరీక్షించి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులను అనేక ప్రశ్నలు అడిగి సంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రీన్ నెట్ లో పెంచుతున్న ఔషధ మొక్కలను వర్మీ కంపోస్ట్ (వానపాముల పెంపకం) తయారీ విధానాన్ని, ఇంకుడు గుంతలను ప్రశంసించారు. సోలార్ ప్యానల్స్ ఏర్పాట్లును, సోలార్ పవర్ తో వెలుగుతున్న దీపాలను తిలకించి సంబంధిత స్వచ్ఛత ను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు జిల్లా ప్రోగ్రాం అధికారి భాగ్యలక్ష్మి ప్రోగ్రామింగ్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 17th march 2022:

NSS Units of st Ann's College conducted “World Consumer Rights Day” celebration at st. Ann's College for women. E.P.S. Bhagya Lakshmi and Y. Anasuya Devi conducted the programmes.









# "డిజిటల్" ఆర్థిక వ్యవస్థ పట్ల అంతా అవగాహన కలిగి ఉండాలి:

## జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి

కోవిడ్ నేపథ్యంలో డిజిటల్ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయిందని. అయితే గ్రామాల్లో ఇంకా దీనిపై పూర్తి అవగాహన రాలేదని, ఈ విషయంలో యువత ప్రజలకు డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై అవగాహన కలిగించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో ఆమె మాట్లాడుతూ...ప్రతీ వినియోగదారుడికి ఎంపిక చేసుకునే హక్కు సమాచారం తెలుసుకునే హక్కు, నష్టపరిహారాన్ని పొందే హక్కు, వినియోగదారుల విద్య ను పొందే హక్కు ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఒకప్పటి అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడి వినియోగదారుల హక్కుల గురించి ప్రస్తావిస్తూ, ఐక్యరాజ్యసమితికి 1962, మార్చ్ 15 న ఒక లేఖ రాశాడని, ఆ రోజును ప్రతి ఏటా ప్రపంచ 'వినియోగదారుల హక్కుల దినోత్సవం' గా జరుపుకుంటున్నామని అన్నారు. అనంతరం 2022 వినియోగదారుల హక్కుల దినోత్సవం నినాదంగా "మంచి డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసుకుందాం" అనే అంశంపై వై.అనసూయా దేవి ప్రసంగించారు. విద్యార్థినీలు, జాతీయ సేవా పథక వలంటీర్లు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వక్తృత్వ పోటీ లో అద్భుత ప్రసంగాలు చేశారు. వీరికి భాగ్యలక్ష్మి ప్రశంసాపత్రాలను అందించి అభినందించారు. సదస్సులో కరిష్మా, ధనలక్ష్మి, నవ్య శాంతి, రాజేశ్వరి,భాగ్యశ్రీ మౌనిక తదితరులు పాల్గొన్నారు,



ABN ఆంధ్రజ్యోతి

# డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై అవగహన పెరగాలి

మల్కాపురం, మార్చి 16: కొవిడ్ నేపథ్యంలో డిజిటల్ ఆర్థిక వ్యవస్థ బలో పేతమైందని, అయితే గ్రామాల్లో ఇంకా దీనిపై పూర్తి స్థాయిలో అవగహన రాలేదన్నారు. అందువల్ల యువత గ్రామాల్లోని ప్రజలకు డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై అవగహన కల్పించాలని జాతీయసేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి కోరారు. మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతీ వినియోగదారుడికి వస్తువు ఎంపిక చేసుకునే హక్కు,సమాచారం తెలుసుకునే హక్కు, నష్టపరిహారాన్ని పొందే హక్కు వంటివి వున్నాయని, వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వక్తృత్వ పోటీల విజేతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

Date : 17/03/2022 EditionName : Visakhapatnam PageNo : 6

# డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై అవగాహన

ప్రజాశక్తి -ములగాడ : డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరముందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రతి వినియోగదారునికీ ఎంపిక చేసుకునే హక్కు, సమాచారం తెలుసుకునే హక్కు, నష్టపరిహారాన్ని పొందే హక్కు ఉన్నాయన్నారు. అనంతరం 2022 వినియోగదారుల హక్కుల దినోత్సవం నినాదంగా "మంచి డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసుకుందాం" అనే అంశంపై వై.అనసూయాదేవి ప్రసంగించారు. విద్యార్థినులు, జాతీయ సేవా పథక వాలంటీర్లు వక్తృత్వ పోటీలో ప్రసంగాలు చేశారు. వీరికి భాగ్యలక్ష్మి ప్రశంసాపత్రాలను అందించి అభినందించారు. సదస్సులో కరిష్మా, ధనలక్ష్మి, నవ్య శాంతి, రాజేశ్వరి, భాగ్యశ్రీ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## 24th March 2022:

Observed “International Forest day” on 21st March 2022 , World Water day on 22nd March 2022 and Shahid diwas on 23rd March 2022 conducted by NSS Units of st Ann's College. E.P.S.Bhagya Lakshmi and Anasuya Devi acted as the Resource persons. NSS volunteers participated in Essay writing competition and Slogan writing competition which were conducted on this occasion.










SAVE WATER
నీటిని రక్షించు
ప్రకృతిని ప్రేమించు
భవితకు భరోసా కల్పించు
22 మార్చి
ప్రపంచ జల దినోత్సవం







# వనరులను ఆదా చేయాలి:

## జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపీఎస్ భాగ్యలక్ష్మి

ప్రకృతి ప్రసాదించిన వనరులను ఆదా చేసి ముందు తరాల వారికి అంద చేయవలసిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. గత మూడు రోజులుగా వాలంటీర్లకు ఇస్తున్న సామాజిక కార్యక్రమాల శిక్షణా శిబిరంలో భాగంగా సోమవారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని, మంగళవారం అంతర్జాతీయ నీటి దినోత్సవాన్ని, బుధవారం రాజ్ గురు భగత్ సింగ్ మరియు సుఖ దేవుల వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అడవులు రోజురోజుకు తరిగిపోతున్నాయని, చెట్ల నరికివేత ఎక్కువ అవుతోందని, దీనివల్ల అడవుల నుండి లభించే ఆక్సిజన్, మూలికలు, సుగంధ ద్రవ్యాలు, పోషక ఆహార పదార్థాలు, కలప, వన్యమృగాలు మటుమాయం అవుతున్నాయని, వీటిని కాపాడవలసిన బాధ్యత పౌరులపై ఉందని అన్నారు. అదేవిధంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, ఈ పరిస్థితిని మార్చాలని అన్నారు. నీటి వృధాను అరికట్టాలి అని, నీటి పట్ల మన అభిప్రాయాలను మార్చుకోవాలని అన్నారు. అనంతరం రాజ్ గురు, భగత్ సింగ్, సుఖదేవ్ ల త్యాగం గురించి వై అనసూయదేవి ప్రసంగించారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని దేశ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన. నినాదాల పోటీలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున వాలంటీర్లు పాల్గొన్నారు,





# వనరులను ఆదా చేయాలి



గాజువాక : (విజయభాను న్యూస్ ): ప్రకృతి ప్రసాదించిన వనరులను ఆదా చేసి ముందు తరాల వారికి అంద చేయవలసిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఈ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. గత మూడు రోజులుగా వాలంటీర్లకు ఇస్తున్న సామాజిక కార్యక్రమాల శిక్షణా శిబిరంలో భాగంగా సోమవారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని, మంగళవారం అంతర్జాతీయ నీటి దినోత్సవాన్ని, బుధవారం రాజ్ గురు భగత్ సింగ్, సుఖ దేవ్ ల వర్థంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా గా ఆమె మాట్లాడుతూ, అడవులు రోజురోజుకు తరిగిపోతున్నాయని, చెట్ల నరికివేత ఎక్కువ అవుతోందని, దీనివల్ల అడవుల నుండి లభించే ఆక్సిజన్, మూలికలు, సుగంధ ద్రవ్యాలు, పోషక ఆహార పదార్థాలు, కలప, వన్యమృగాలు మటుమాయం అవుతున్నాయని, వీటిని కాపాడవలసిన బాధ్యత పౌరులపై ఉందని అన్నారు. అదేవిధంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, ఈ పరిస్థితిని మార్చాలని అన్నారు. నీటి వృధాను అరికట్టాలని, నీటి పట్ల మన అభిప్రాయాలను మార్చుకోవాలని అన్నారు. అనంతరం రాజ్ గురు, భగత్ సింగ్, సుఖదేవ్ ల త్యాగం గురించి పై, అనసూయదేవి ప్రసంగించారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని దేశ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున వలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వివాదాల పోటీలో విజేతలకు బహుమతులను అందజేశారు.

# ప్రకృతి ప్రసాదించిన వనరులను ఆదా చేయాలి



విశాలాంధ్ర -మల్కాపురం: ప్రకృతి ప్రసాదించిన వనరులను ఆదా చేసి ముందు తరాల వారికి అంద చేయవలసిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఈ.పీ.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. గత మూడు రోజులుగా వాలంటీర్లకు ఇస్తున్న సామాజిక కార్యక్రమాల శిక్షణా శిబిరంలో భాగంగా సోమవారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని, మంగళవారం అంతర్జాతీయ నీటి దినోత్స వాన్ని, బుధవారం రాజ్ గురు భగత్ సింగ్ మరియు సుఖ దేవుల వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె ముఖ్య అతిథిగా ప్రసం గించారు. ఈ సందర్భంగా గా ఆమె మాట్లాడుతూ, అడవులు రోజు రోజుకు తరిగిపోతున్నాయని, చెట్ల నరికివేత ఎక్కువ అవుతోందని, దీనివల్ల అడవుల నుండి లభించే ఆక్సిజన్, మూలికలు, సుగంధ ద్రవ్యాలు, పోషక ఆహార పదార్థాలు, కలప, వన్యమృగాలు మటుమాయం అవుతున్నాయని, వీటిని కాపాడవలసిన బాధ్యత పౌరులపై ఉందని అన్నారు. అదేవిధంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, ఈ పరిస్థితిని మార్చాలని అన్నారు. నీటి వృథాను అరికట్టాలి అని, నీటి పట్ల మన అభిప్రాయాలను మార్చుకోవాలని అన్నారు. అనంతరం రాజ్ గురు, భగత్ సింగ్, సుఖదేవ్ ల త్యాగం గురించి వై. అనసూయదేవి ప్రసంగించారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని దేశ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున వలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, నినాదాల పోటీలో విజేతలకు బహుమతులను అందజేశారు.

ఈనాడు
epaper.eenadu.net

## ప్రకృతి వనరులను పరిరక్షించాలి

సింధియా, న్యూస్‌టుడే : ప్రకృతి వనరులను పరిరక్షిస్తూ భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన సామాజిక శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రపంచ అటవీ, అంతర్జాతీయ నీటి దినోత్సవంతో పాటు, భగత్‌సింగ్, సుఖ్‌దేవ్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని అనేక అంశాలను వివరించారు.

సాంకేతిక యంత్రాల అందజేత

Date : 24/03/2022
EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY ) PageNo : 03

ABN ఆంధ్రజ్యోతి

6 విశాఖపట్నం ● గురువారం 24 మ



కార్యక్రమంలో మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి

## సహజ వనరులను ఆదా చేయాలి

మల్కాపురం, మార్చి 23: ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులను ఆదా చేసి ముందు తరాల వారికి అందజేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై వుందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మూడు రోజులుగా వలంటీర్లు నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రాజ్‌గురు భగత్‌సింగ్, సుఖదేవ్‌ల వర్ధంతిని జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అడవులు రోజురోజుకు తగ్గిపోతున్నాయని, చెట్లు నరికివేత ఎక్కువవుతుందన్నారు. దీనివల్ల అడవుల నుంచి లభించే ఆక్సిజన్, మూలికలు, కలప, వన్య మృగాలు కనుమరుగవుతున్నాయన్నారు. వీటిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అలాగే భూగర్భ జలాలు అడుగంటిపోతున్నందున అందరూ నీటిని పొదుపుగా వాడాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారి అనసూయదేవితో పాటు పలువురు వలంటీర్లు పాల్గొన్నారు.

Date : 24/03/2022 EditionName : Visakhapatnam
PageNo : 8

# ప్రకృతి వనరులను కాపాడుకుందాం



**విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న అనసూయాదేవి**

మల్కాపురం: కొంత మంది నిర్లక్ష్యం వల్ల ప్రకృతి వనరులు నాశనమవుతున్నాయని మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి ఆవేదన చెందారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కళాశాల ఆవరణలో బుధవారం ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పచ్చదనానికి ఎక్కడా తావులేకుండా నగరాన్ని కాంక్రీట్ మయం చేస్తున్నారని వాపోయారు. అడవులు అంతరిస్తే, జీవాలు కనుమరుగవుతాయని, ఎండలు పెరిగి, వర్షాలు తగ్గి, కరువు విలయ తాండవం చేస్తుందన్నారు. పచ్చదనాన్ని నాశనం చేస్తున్న వారిపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి, ఎన్ఎస్ఎస్ వలంటర్లకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 24 March 2022
https://epaper.sakshi.com/c/67002227

## 25th March 2022:

NSS Farewell Function Conducted by NSS Units of st Ann's College on 25th March 2022. The Best Outgoing NSS Volunteers are felicitated by the Programme officers and Management of the college.




ST.ANN'S COLLEGE FOR WOMEN


.ANN'S COLLEGE FOR WOMEN


ST.ANN'S COLLEGE FOR WOME


ST.ANN'S
R WOME

ST.ANN'S COLLEGE FOR WOME



# సామాజిక సేవలో పాల్గొవాలి

**సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ గెసిల్లా**



ప్రశంసాపత్రాలు ఇస్తున్న కరస్పాండెంట్ గెసిల్లా

ప్రజాశక్తి–ములగాడ: సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడంతో వ్యక్తిత్వం వికసిస్తుందని, నాయకత్వ లక్షణాలు మెరుగు పడతాయని సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బెస్ట్ అవుట్ గోయింగ్ వలంటీర్ల అభినందన సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, యువత సేవా కార్యక్రమాల్లో, చైతన్య శిబిరాల్లో చురుకుగా పాల్గొనాలన్నారు. గౌరవ అతిథి కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ మాట్లాడుతూ, ప్రతికూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవడమే నాయకత్వం అని, ఆ లక్షణం జీవన నైపుణ్యాలతో ఏర్పడుతుందని అన్నారు. జీవన నైపుణ్యాల విద్యకు ప్రాధాన్యతనిస్తున్న జాతీయ సేవా పథకాన్ని ఆమె ప్రశంసించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఇంటర్, డిగ్రీల నుండి 80 మంది ఉత్తమ ప్రతిభ కనబరిచారని, వారికి ప్రశంసా పత్రాలు బహుమతులు అందిస్తున్నామని అన్నారు. స్వచ్ఛభారత్‌లో, కోవిడ్ సహాయ కార్యక్రమాల్లో, నాయకత్వ శిక్షణ, వైద్య శిబిరాలు, బాలల, మహిళల చైతన్య కార్యక్రమాలు నిర్వహించడంలో ఈ 80 మంది విశేష ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ మిరియం, ప్రోగ్రాం అధికారులు వై.అనసూయదేవి, వి.అంజలీదేవి, ఎస్.నదియా, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# సామాజిక సేవతో వ్యక్తిత్వం వికసిస్తుంది

▸▸ కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా




**ములగాడ.న్యూస్99.మార్చి25:** సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల వ్యక్తిత్వం వికసిస్తుందని,నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని సెయింట్ అన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా అన్నారు. స్థానిక సెయింట్ అన్స్ కళాశాల లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బెస్ట్ అవుట్ గోయింగ్ వాలంటీర్ల అభినందన సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ.... యువత సేవా కార్యక్రమాల్లో, చైతన్య శిబిరాల్లో చురుకుగా పాల్గొనాలని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ మాట్లాడుతూ...ప్రతికూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవడమే నాయకత్వం అని, ఆ లక్షణం జీవన నైపుణ్యాల వల్ల ఏర్పడుతుందని అన్నారు. జీవన నైపుణ్యాల విద్యకు ప్రాధాన్యతనిస్తున్న జాతీయ సేవా పథకాన్ని ఆమె ప్రశంసించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఈ.పీ.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ..ఈ సంవత్సరం ఇంటర్, డిగ్రీ ల నుండి 80 మంది ఉత్తమ ప్రతిభ కనబరిచారని, వారికి ప్రశంసా పత్రాలు బహుమతులు అందిస్తున్నామని అన్నారు. స్వచ్ఛభారత్ లో, కోవిడ్ సహాయ కార్యక్రమాల్లో, నాయకత్వ శిక్షణ లో,వైద్య శిబిరాలలో, బాలల మరియు మహిళల చైతన్య కార్యక్రమాలు నిర్వహించడంలో, ప్రముఖమైన జాతీయ అంతర్జాతీయ దినోత్సవాల నిర్వహణలో, వివిధ పోటీల్లో, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లలో, ప్రత్యేక సేవా శిబిరాల్లో ఈ 80 మంది విశేష ప్రతిభ కనబరిచారని వీరంతా అభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ మిరియం ప్రోగ్రాం అధికారులు వై అనసూయదేవి, వి.అంజలీదేవి, ఎస్. నదియా మరియు అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.












# సామాజిక సేవ తో వ్యక్తిత్వం వికసిస్తుంది:

## సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా

సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల వ్యక్తిత్వం వికసిస్తుందని,నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బెస్ట్ అవుట్ గోయింగ్ వాలంటీర్ల అభినందన సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ.... యువత సేవా కార్యక్రమాల్లో, చైతన్య శిబిరాల్లో చురుకుగా పాల్గొనాలని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ మాట్లాడుతూ...ప్రతికూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవడమే నాయకత్వం అని, ఆ లక్షణం జీవన నైపుణ్యాల వల్ల ఏర్పడుతుందని అన్నారు. జీవన నైపుణ్యాల విద్యకు ప్రాధాన్యతనిస్తున్న జాతీయ సేవా పథకాన్ని ఆమె ప్రశంసించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఈ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ..ఈ సంవత్సరం ఇంటర్, డిగ్రీ ల నుండి ౮౦ మంది ఉత్తమ ప్రతిభ కనబరిచారని, వారికి ప్రశంసా పత్రాలు బహుమతులు అందిస్తున్నామని అన్నారు. స్వచ్ఛభారత్ లో, కోవిడ్ సహాయ కార్యక్రమాల్లో, నాయకత్వ శిక్షణ లో,వైద్య శిబిరాలలో, బాలల మరియు మహిళల చైతన్య కార్యక్రమాలు నిర్వహించడంలో, ప్రముఖమైన జాతీయ అంతర్జాతీయ దినోత్సవాల నిర్వహణలో, వివిధ పోటీల్లో, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లలో, ప్రత్యేక సేవా శిబిరాల్లో ఈ ౮౦ మంది విశేష ప్రతిభ కనబరిచారని వీరంతా అభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ మిరియం ప్రోగ్రాం అధికారులు వై అనసూయదేవి, వి.అంజలీదేవి, ఎస్. నదియా మరియు అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.





ABN ఆంధ్రజ్యోతి

# సామాజిక సేవతో వ్యక్తిత్వ వికాసం


మాట్లాడుతున్న సిస్టర్ గెసిల్లా

మల్కాపురం, మార్చి 25 : సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల వ్యక్తిత్వం వికసిస్తుందని, నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా తెలిపారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బెస్ట్ అవుట్ గోయింగ్ వలంటీర్ల అభినందన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాలు, చైతన్య శిబిరాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవడమే నాయకత్వమని, ఆ లక్షణం జీవన నైపుణ్యాల వల్ల ఏర్పడుతుందన్నారు. అనంతరం 80 మంది వలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, అధ్యాపకులు అనసూయదేవి, అంజలిదేవి, ఎస్.నదియా పాల్గొన్నారు.

Date : 26/03/2022 EditionName : Visakhapatnam PageNo : 6

# సామాజిక సేవ తో వ్యక్తిత్వం వికసిస్తుంది




గాజువాక, : సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల వ్యక్తిత్వం వికసిస్తుందని,నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని సెయింట్ అన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా అన్నారు. స్థానిక సెయింట్ అన్స్ కళాశాల లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బెస్ట్ అవుట్ గోయింగ్ వలంటీర్ల అభినందన సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- యువత సేవా కార్యక్రమాల్లో, చైతన్య శిబిరాల్లో చురుకుగా పాల్గొనాలని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ మాట్లాడుతూ- ప్రతికూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవడమే నాయకత్వం అని, ఆ లక్షణం జీవన నైపుణ్యాల వల్ల ఏర్పడుతుందని అన్నారు. జీవన నైపుణ్యాల విద్యకు ప్రాధాన్యతనిస్తున్న జాతీయ సేవా పథకాన్ని ఆమె ప్రశంసించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఈ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ- ఈ సంవత్సరం ఇంటర్, డిగ్రీ ల నుండి 80 మంది ఉత్తమ ప్రతిభ కనబరిచారని, వారికి ప్రశంసా పత్రాలు బహుమతులు అందిస్తున్నామని అన్నారు. స్వచ్ఛభారత్ లో, కోవిడ్ సహాయ కార్యక్రమాల్లో, నాయకత్వ శిక్షణ లో,వైద్య శిబిరాలలో, బాలల మరియు మహిళల చైతన్య కార్యక్రమాలు నిర్వహించడంలో, ప్రముఖమైన జాతీయ అంతర్జాతీయ దినోత్సవాల నిర్వహణలో, వివిధ పోటీల్లో, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లలో, ప్రత్యేక సేవా శిబిరాల్లో ఈ 80 మంది విశేష ప్రతిభ కనబరిచారని వీరంతా అభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ మిరియం ప్రోగ్రాం అధికారులు వై అనసూయదేవి, వి.అంజలీదేవి, ఎన్. నదియా, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు

epaper.eenadu.net

## వాలంటీర్ల ప్రతిభకు గుర్తింపు

ఆర్కేపురం(సింధియా), న్యూస్‌టుడే : సెయింట్ ఆన్స్ కళాశాలలో శుక్రవారం బెస్ట్ ఔట్ గోయింగ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 80 మందికి ప్రశంసాపత్రాలు అందించారు. కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా మాట్లాడుతూ... కొవిడ్ కాలంలో వాలంటీర్లు విశిష్ట సేవలు అందించడంతో పాటు, పలు శిబిరాల్లో పాల్గొని ప్రతిభ చూపారన్నారు. ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ, సిస్టర్ మిరియం, ఎన్ఎస్ఎస్ జిల్లా పీవో ఈపీఎస్ భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.



వాలంటీర్లకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న దృశ్యం

Date : 26/03/2022 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY ) PageNo : 03

## సామాజిక సేవ తో వ్యక్తిత్వం వికసిస్తుంది




విశాలాంధ్ర–మల్కాపురం: సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల వ్యక్తిత్వం వికసిస్తుందని, నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బెస్ట్ అవుట్ గోయింగ్ వలంటీర్ల అభినందన సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ– యువత సేవా కార్యక్రమాల్లో, చైతన్య శిబిరాల్లో చురుకుగా పాల్గొనాలని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవడమే నాయకత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఈ.పీ.ఎస్. భాగ్యలక్ష్మి, సిస్టర్ మిరియం ప్రోగ్రాం అధికారులు వై అనసూయదేవి, వి.అంజలీదేవి, ఎన్. నదియా మరియు అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 26th March 2022:

NSS team participated actively in Farewell Function Conducted by St Ann's junior and degree colleges on 26th March 2022. Father Jacob and Brother Vivek graced the occasion as Special invitees.













# యువత వజ్రంలా ప్రకాశించాలి: ఫాదర్ జాకబ్

యువత గులకరాళ్ళల్లా కాకుండా వజ్రాల్లా ప్రకాశించాలని ఫాదర్ జాకబ్ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం సీనియర్ విద్యార్థినుల వీడ్కోలు సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- జీవితాంతం చిరునవ్వుతో ఆనందంగా జీవించడమే విజయవంతమైన జీవితానికి కొలమానం అని అన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి మాట్లాడుతూ- ప్రతి ఒక్కరూ విజయం సాధించాలంటే తమ పట్ల, దేవుని పట్ల, తాము పనిచేస్తున్న మనుషుల పట్ల నమ్మకాన్ని కలిగి ఉండాలని, కష్టపడి పని చేయాలని,సానుకూల దృక్పథం తో జీవితాన్ని అర్థం చేసుకోవాలని అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారిని మెమెంటోలతో, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్లకు నిర్వహించిన మిస్ సెయింట్ అన్స్ విజేతలకు ప్రత్యేక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ వివేక్, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా జూనియర్ విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, ఆలపించిన గీతాలు ఆహుతులను అలరించాయి.










ఈనాడు
epaper.eenadu.net

# ఘనంగా వీడ్కోలు వేడుక



నృత్యం చేసున్న విద్యార్థినులు

మల్కాపురం(సింధియా), న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం సెయింట్‌ఆన్స్ కళాశాలలో శనివారం సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పాదర్ జాకబ్, ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ మాటాడారు. అనంతరం విద్యార్థినులు నృత్యాలు చేసి గీతాలు ఆలపించి సందడిగా గడిపారు. బ్రదర్ వివేక్, సిస్టర్ గెసిల్లా, సిస్టర్ జానీస్, అధ్యాపకులు ఈపీఎస్ భాగ్యలక్ష్మి, అనసూయదేవి, విద్యార్థినులు పాల్గొన్నారు.

Date : 27/03/2022 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY ) PageNo : 03

# విద్యార్థులకు ఘన వీడ్కోలు

**ప్రజాశక్తి –ములగాడ:** స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం సీనియర్ విద్యార్థినుల వీడ్కోలును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఫాదర్ జాకబ్ మాట్లాడుతూ, చిరునవ్వుతో, ఆనందంగా జీవించడమే విజయవంతమైన జీవితానికి కొలమానం అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి మాట్లాడుతూ, కష్టపడి చదువుకోవాలని సూచించారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారిని మెమెంటోలు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు.సీనియర్లకు నిర్వహించిన మిస్ సెయింట్ ఆన్స్ విజేతలకు ప్రత్యేక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ వివేక్, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



మెమొంటోను ఇస్తున్న సిస్టర్

ABN
ఆంధ్రజ్యోతి

## సెయింట్ ఆన్స్‌లో ఉత్సాహంగా ఫేర్‌వెల్

**మల్కాపురం :** స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో సీనియర్ విద్యార్థినుల ఫేర్‌వెల్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 27/03/2022 EditionName : Visakhapatnam PageNo : 6



## యువత వజ్రంలా ప్రకాశించాలి



ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న అతిథులు

మల్కాపురం: యువత గులకరాళ్లలా కాకుండా వజ్రంలా ప్రకాశించాలని ఫాదర్ జాకబ్ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో శనివారం సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఆయన మాట్లాడుతూ జీవితం చాలా విలువైందన్నారు. చెడు దారుల్లో వెళ్లకుండా.. మంచి దారిలో నడుస్తూ పుట్టిన ఊరికి,తల్లిదండ్రులకు కీర్తి తెచ్చే విధంగా మెలగాలన్నారు.ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థినులు చేసిన నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం,విద్యార్థినులు పాల్గొన్నారు.

సాక్షి Sun, 27 March 2022
https://epaper.sakshi.com/c/67066698

## 30th march 2022:

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS participated in AU NSS Advisory committee meeting conducted by NSS cell, AU at EC Hall , AU on 30th March 2022 as member.







ఆంధ్ర విశ్వకళాపరిషత్
ANDHRA UNIVERSITY


ఆంధ్ర విశ్వకళాపరిషత్
ANDHRA UNIVERSITY


ANDHRA UNIVERSITY

## 31st March 2022:

Sri V. Kishore Kumar , Consultant , Communication for development, Unicef visited st. Ann's Degree college to interact with the Peer leaders of RCCE Project at industrial area of visakhapatnam on 31st March 2022. Sister Gisele, correspondent of the college, Dr. Sister Prema Kumari, principal of st. Ann's Degree college , Sister Janice, principal of st Ann's junior college, Miss. E.PS. BHAGYA LAKSHMI, &Y. ANASUYA DEVI , NSS Programme officers Felicitated Kishore Kumar. Peer leaders and NSS volunteers participated in the meeting.







NATIONAL SERVICE SCHEME
ST.ANN'S DEGREE COLLEGE FOR WOMEN
MOTTO: "NOT ME, BUT YOU"
NCC OFFICE


unicef
ANDHRA UNIVERSITY
NATIONAL SERVICE SCHEME
In association with
UNICEF, Hyderabad













# కౌమార బాలికలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చెయ్యాలి!

## యూనిసెఫ్ కమ్యూనికేషన్ ఫర్ డెవలప్ మెంట్ కన్సల్టెంట్ వి. కిషోర్ కుమార్

యువత ముఖ్యంగా కౌమార బాలికలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని యూనిసెఫ్ కమ్యూనికేషన్ ఫర్ డెవలప్ మెంట్ కన్సల్టెంట్ వి. కిషోర్ కుమార్ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిస్క్ కమ్యూనికేషన్ మరియు కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ ప్రాజెక్ట్ అమలు జరుగుతున్న తీరును ఆయన సమీక్షిస్తూ - పీర్ లీడర్లు మరియు జాతీయ సేవా పథకం వాలంటీర్లు వ్యాక్సినేషన్ పై, పౌష్టికాహారం పై, బాల్య వివాహాల పై, పారిశుధ్యం పై- ప్రజల్లో, సమాజంలో విస్తృత అవగాహన కలిగించాలని అన్నారు. వాలంటీర్ల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తంచేశారు. సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తున్న సెయింట్ ఆన్స్ కళాశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను అభినందించారు. వాలంటీర్ల క్షేత్రస్థాయి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిస్టర్ ప్రేమకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, పీర్ లీడర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిషోర్ కుమార్ ను శాలువా, జ్ఞాపికలతో కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.



# కౌమార బాలికలు ఆరోగ్యవంతమైన

# సమాజ నిర్మాణానికి కృషి చేయాలి



గాజువాక : (విజయభాను న్యూస్ ): యువత ముఖ్యంగా కౌమార బాలికలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని యూనిసెఫ్ కమ్యూనికేషన్ ఫర్ డెవలప్ మెంట్ కన్సల్టెంట్ శ్రీ వి. కిషోర్ కుమార్ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిస్క్ కమ్యూనికేషన్, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ ప్రాజెక్ట్ అమలు జరుగుతున్న తీరును ఆయన సమీక్షిస్తూ- పీర్ లీడర్లు, జాతీయ సేవా పథకం వలంటీర్లు వ్యాక్సినేషన్ పై, పౌష్టికాహారం పై, బాల్య వివాహాల పై, పారిశుధ్యం పై- ప్రజల్లో, సమాజంలో విస్తృత అవగాహన కలిగించాలని అన్నారు. వలంటీర్ల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తున్న సెయింట్ ఆన్స్ కళాశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను అభినందించారు. వాలంటీర్ల క్షేత్రస్థాయి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో...

కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిస్టర్ ప్రేమకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానిస్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, పీర్ లీడర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ కిషోర్ కుమార్ ను శాలువా, జ్ఞాపికలతో కళాశాల యాజమాన్యం సత్కరించింది.

ఈనాడు
epaper.eenadu.net

## యువత భాగస్వామ్యం అవసరం

అర్కేపురం(సింధియా), న్యూస్‌టుడే : ఆరోగ్యవంతమైన సమాజ ఏర్పాటుకి యువత కృషి చేయాలని యునిసెఫ్ కమ్యూనికేషన్ ఫర్ డెవలప్‌మెంట్ కన్సల్టెంట్ వి.కిశోర్ అన్నారు. గురువారం స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో ఆయన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తయారు చేసిన ప్రాజెక్టులు పరిశీలించారు. సమావేశంలో సిస్టర్ గ్రేసిల్లా, ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ, ఎన్ఎస్ఎస్ జిల్లా పీవో ఈపీఎస్ భాగ్యలక్ష్మి, పీవోలు వై.అనసూయదేవి తదితరులు పాల్గొన్నారు.

Date : 01/04/2022 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM CITY ) PageNo : 03

# ఆరోగ్యంతోనే మంచి భవిత



కిశోర్‌కుమార్‌ను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

మల్కాపురం: కౌమార దశలో బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని యూనిసెఫ్ కమ్యూనికేషన్ ఫర్ డెవలప్‌మెంట్ కన్సల్టెంట్ వి.కిశోర్‌కుమార్ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల ఆవరణలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో కమ్యూనికేషన్– కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ ప్రాజెక్ట్ అమలుపై గురువారం సమీక్ష జరిగింది. ఆయన మాట్లాడుతూ యువత ఆరోగ్యంగా ఉంటే దేశ భవిత బాగుంటుందన్నారు. అలాగే వ్యాక్సినేషన్, పౌష్టికాహారం ఆవశ్యకత గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని వలంటీర్లకు సూచించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం కిశోర్‌ను సత్కరించింది. కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, కళాశాల ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 01 April 2022
https://epaper.sakshi.com/c/67170431

## కౌమారుల ఆరోగ్యంపై శ్రద్ధ

ప్రజాశక్తి-ముసలగాడ: కౌమార బాలికల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని యూనిసెఫ్ కమ్యూనికేషన్ ఫర్ డెవలప్ మెంట్ కన్సల్టెంట్ వి.కిషోర్ కుమార్ కోరారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిస్క్ కమ్యూనికేషన్, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ ప్రాజెక్ట్ అమలు తీరుపై ఆయన సమీక్షించారు. వ్యాక్సినేషన్, పౌష్టికాహారం, బాల్య వివాహాలు, పారిశుధ్యంపై జాతీయ సేవా పథకం వలంటీర్లు ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు. వాలంటీర్ల క్షేత్రస్థాయి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, పీర్ లీడర్లు పాల్గొన్నారు.

Fri, 01 April 2022
epaper.prajasakti.com/c/67170753

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషిచేయాలి



విశాలాంధ్ర-మల్కాపురం: యువత ముఖ్యం గా కౌమార బాలికలు ఆరోగ్యవం తమైన సమాజ నిర్మాణానికి కృషిచేయాలని యూని సెఫ్ కమ్యూనికేషన్ ఫర్ డెవలప్‌మెంట్ కన్సల్టెంట్ వి.కిషోర్‌కుమార్ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిస్క్ కమ్యూనికేషన్ మరియు కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ ప్రాజెక్ట్ అమలు తీరును ఆయన సమీక్షిస్తూ- పీర్ లీడర్లు జాతీయ సేవా పథకం వలంటీర్లు వ్యాక్సినేషన్ పై, పౌష్టికాహారం పై, బాల్య వివాహాలపై, పారిశుధ్యంపై ప్రజల్లో, సమాజంలో విస్తృత అవగాహన కలిగించాలని అన్నారు. వలంటీర్ల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తున్న సెయింట్ ఆన్స్ కళాశాల యాజ మాన్యాన్ని, అధ్యాపకులను అభినందించారు. వాలంటీర్ల క్షేత్రస్థాయి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిస్టర్ ప్రేమకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్య లక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, పీర్ లీడర్లు పాల్గొన్నారు.